నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
26 ఫిబ్రవరి 2025
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# టీజీ ఎప్‌సెట్-2025

**రాష్ట్రస్థాయిలో జరిగే అతిపెద్ద ఎంట్రన్స్ ఎగ్జామ్. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏటా తెలంగాణ ప్రభుత్వం టీజీ ఎప్‌సెట్‌ను నిర్వహిస్తుంది. సుమారు లక్షకుపైగా విద్యార్థులు ఈ ఎంట్రన్స్‌ను రాస్తారు. ఎప్‌సెట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఆ వివరాలు సంక్షిప్తంగా...**

## టీజీ ఎప్‌సెట్-2025

- తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ -2025 నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి విడుదల చేసింది.
- ఈ ఎంట్రన్స్ టెస్ట్‌ను హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ నిర్వహించనున్నది.

### ప్రవేశాలు కల్పించే కోర్సులు

- బీఈ/బీటెక్, బీటెక్ (బయోటెక్నాలజీ), బీటెక్ డెయిరీ టెక్నాలజీ, బీటెక్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్, బీఫార్మసీ, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ, బీఎస్సీ ఆనర్స్ అగ్రికల్చర్, బీఎస్సీ ఆనర్స్ హార్టికల్చర్, బీఎస్సీ ఫారెస్ట్రీ, బీవీఎస్సీ అండ్ ఏహెచ్, బీఎఫ్ఎస్సీ, ఫార్మా డీ, బీఎస్సీ నర్సింగ్

### ఎవరు అర్హులు?

- ఇంటర్ (ఎంపీసీ/బైపీసీ)లో కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణులైనవారు. ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు
- ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం మార్కులు వస్తే సరిపోతుంది.

**వయస్సు:** ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సులకు 2025, డిసెంబర్ 31 నాటికి 16 ఏండ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి లేదు. అదేవిధంగా బీటెక్ డెయిరీ టెక్నాలజీ, బీటెక్ అగ్రి ఇంజినీరింగ్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సులకు అభ్యర్థుల వయస్సు 2025, డిసెంబర్ 31 నాటికి 17 ఏండ్లు నిండి ఉండాలి. 22 ఏండ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలు అయితే 25 ఏండ్లు మించరాదు.

### ఇంజినీరింగ్ పరీక్ష విధానం

- మొత్తం 160 ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష కాలవ్యవధి 3 గంటలు
- మ్యాథ్స్- 80, ఫిజిక్స్ 40, కెమిస్ట్రీ- 40 ప్రశ్నలు ఇస్తారు.
- ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ టైప్ (మల్టిపుల్ చాయిస్) విధానంలో ఉంటాయి.
- ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయిస్తారు.
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్/తెలుగు లేదా ఇంగ్లిష్/ఉర్దూలో ఉంటాయి.

### అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్ష విధానం

- పరీక్ష మొత్తం 160 మార్కులకు ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు
- పరీక్షలో బయాలజీ (బోటనీ-40, జువాలజీ-40)- 80, ఫిజిక్స్- 40, కెమిస్ట్రీ- 40 ప్రశ్నలు ఇస్తారు.
- ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయిస్తారు
- ప్రశ్నలు ఆబ్జెక్టివ్ మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి.

### పరీక్ష కేంద్రాలు

- రాష్ట్రంలో మొత్తం 16 పరీక్ష జోన్లుగా విభజించి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతోపాటు విజయవాడ, కర్నూల్‌లో కూడా పరీక్షలు నిర్వహిస్తారు.




### ముఖ్యతేదీలు

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఏప్రిల్ 4
దరఖాస్తుల్లో తప్పుల సవరణ- ఏప్రిల్ 6-8 వరకు
హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్-ఏప్రిల్ 19 నుంచి
**పరీక్ష తేదీలు:** అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షలు ఏప్రిల్ 29, 30 తేదీల్లో నిర్వహిస్తారు
- ఇంజినీరింగ్ పరీక్షను మే 2 - 5 వరకు నిర్వహిస్తారు.

**నోట్:** ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం సెషన్స్‌లో పరీక్షలు నిర్వహిస్తారు.
- **పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్:** https://eapcet.tgche.ac.in/TGEAPCET

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ